కథ

# నూరు గొడ్లు తిన్న కాబందుకు రెండు తుఫాన్లు!


ఈ వేసవి శెలవుల్లో మన విహార యాత్రల సంగతి ఏం ఆలోచించావు? భార్యను అడిగాడు వాసం.

పోయిన సారి ఉత్తర భారత యాత్ర అయిందిగదా! అప్పుడైతే దేవుడి దయవల్ల మీ స్నేహితులు కుటుంబాలతో సహా రాబట్టి మనం మన ఖర్చేమీ లేకుండా బయట పడగలిగాం" అంది భార్యామణి మాణిక్య.

భుజాలెగరేశాడు వాసం "అది దేవుడి దయకాదే పిచ్చిమొహమా ఈ వాసంగాడి తెలివి. ఖర్చంతా వాళ్లనెత్తిన రుద్దడానికే గదా తెలివిగా వాళ్లను

కట్నేని వేంకట కృష్ణారావు

యాత్రలకు తయారుచేసి తీసుకుపోయింది. అది సరేగాని నువ్వు చెప్పు ఈసారి ఎటుపోదాం భార్య బుగ్గన



చిటికేస్తూ మళ్లీ అడిగాడు వాసం.

ఆశ్చర్యంగా చూసింది మాణిక్య "అదేంటి మొన్నేగా మీరు మీ స్నేహితులందరూ యాత్రలపేరు చెప్తేనే అరిగిపోయేలా పళ్లు నూరేస్తూ. మింగేసేలాచూస్తున్నారని చప్పారు. ఇంతలోనే వాళ్లలో మార్పు తెచ్చేశారా?"

"అది అయ్యేపనికాదులే. అయినా మనం మెదడుకు పని పెట్టాలేగాని ఉపాయాలకేం కొదువ. నువ్వు ముందు ఎటుపోవాలో చెప్పు. మిగిలిందంతా ఈ వాసంగాడు చూసుకుంటాడు" అభయమిచ్చాడు భార్యకు.

"అయితే ఈసారి మన రాష్ట్రంలోనే నాలుగు మూలలా చుట్టేద్దాం అంది" మాణిక్య.

"అవున్నాన్నా తిరుపతి హైదరాబాదు అరకు వేలీ వేములవాడ, బాసర" అన్నీ చూసేద్దాం వంత పాడారు పిల్లలు బాలీ, డాలీ.

సరే! ఇక కార్యక్రమం తయారుచేసేద్దాం" హుషారుగా చెప్పాడు వాసం.

అదనంగా సరిహద్దుల్లో ఉన్న చెన్నై, బెంగుళూరుల్ని కూడా కలిపేసుకుని, ముప్పై రోజుల యాత్రా కార్యక్రమాన్ని తయారుచేసుకున్నారు.

తర్వాత కాబోయే ఖర్చుల లెక్క తయారైంది. ప్రయాణ ఖర్చులు ఎనిమిదివేలు.. భోజనాలకూ వసతికీ అయ్యే ఖర్చులు ఇరవై వేలూ చిల్లర ఖర్చులు పన్నెండువేలూ...మొత్తం నలభైవేల రూపాయలు. గుండెలు బాదుకుంది మాణిక్య ఈ ఆర్థిక మాంద్యంలో ఇవో అనవసరపు ఖర్చులా అంటూ చిద్విలాసంగా నవ్వాడు వాసం అభయ హస్తం చూపిస్తూ చెప్పాడు. ఏం ఖంగారు పడకు భార్యా మణీ! మనదంతా ముందు చూపే. మనకు మహా అయితే నాలుగైదు వేలవుతాయంతే. మిగిలిందం తానేచూసుకుంటాగా. వసతి, భోజనం ఇంకా చిల్లర మల్లర ఖర్చులన్నీ భరించే వాళ్లు వేరేగా ఉన్నారు... చెప్తుండగానే డాలీ అందుకుని వాళ్లంతా మన చుట్టాలూ స్నేహితులూనూ. అంతేగదా నాన్నరూ అరుస్తూ చెప్పేసింది.

మురిపెంగా కూతురివంక చూసుకుని "ఇదినా పోలికేసాదు తెలివిని కూడా పుణికి పుచ్చుకుంది. గర్వంగా అన్నాడు వాసం.

మాణిక్య ముఖంలో నవ్వు తొంగి చూసింది.

కొనసాగించాడు వాసం " ఇంకో విషయం ఏమిటంటే ఇప్పుడు నేను పెడుతున్న ముప్పైరోజుల సెలవులూ వాడక పోతే వృధాగా పోతాయి. ఇక డబ్బులంటావా ఇరవైవేలవరకూ మనకే మిగుల్తాయి తెల్సా" చిలిపిగా కళ్లు మూసి తెరుస్తూ చెప్పాడు.

"అదెలా?" ఆశ్చర్యపడింది మళ్లీ మాణిక్య.

వినూ. ఎల్టీసీ అని ఎలాగూ ఆరువేలు వస్తాయి. ఓ నెల ఖర్చంతా అంటే దాదాపు పదివేల రూపాయలు మిగుల్తాయా. మన చుట్టాలూ స్నేహితులూ చదివించుకునే బహుమతులూ లెక్కలోకి తీసుకోవాలా? ఇంకా మన పక్కింటి రావుగారింట్లో అద్దెకుంటున్న సుందరాన్ని ఎందుకో ఉన్న ఫళంగా ఖాళీ చెయ్య మన్నార్ట. పాపం వాడు లబోదిబోమంటూంటే ఓ నెల రోజులు మనింట్లో అద్దెకుడి నిదానం మంచి ఇల్లు చూసుకుని వెళ్లమన్నాను. వాడి ముఖం చింకి చాటంతైంది. అద్దె అయిదువేలడిగితే వెయ్యి ఎక్కువే ఇస్తానన్నాడు"



"మరి మన సామానో?" అడిగింది డాలి.

"మన సామానంతా అటకల మీద సర్దేస్తే సరి! మంచాలూ కుంచాలూ అన్నీ పడకగదిలో సర్దేస్తా. అసలైంది ఇంటికాపలా గురించి కూడా ఆలోచించక్కర్లేదు చెప్పాడు వాసం తన తెలివితేటలకు తనే మురిసిపోతూ. మాణిక్య పిల్లలున్నారని కూడా చూడకుండా మొగుణ్ణి కౌగిట్లోకి లాక్కుని తియ్యటి ముద్దొకటి ప్రేమగా వడ్డించి అడిగింది మరీ ఖర్చుల పురాణమంతా ఎందుకు తయారు చేసినట్టూ?"

మనమెంత లాభపడ్డామో తెలుసుకోవాలిగద చెప్పాడు వాసం. మాణిక్యకి మొగుడింకా ముద్దొచ్చేశాడు.

వాసం వెంటనే కార్యక్రమం ప్రకారం ఆయా ఊళ్లలో వున్న బంధువుల, స్నేహితుల, పరిచయస్తుల చిరునామాలూ, ఫోన్ నెంబర్లూ అక్షర క్రమంలో ఓపుస్తకంలో జమ చేశాడు.

యాత్ర మొదలైంది. నెల్లూరు దాటుతూండగానే వేలు విడిచిన పెదనాన్న మూడోకొడుకు బామ్మర్దికి ఫోన్ చేసి అందుకున్నాడు.

'ఏం బామ్మర్దీ బాగున్నావా? నేనయ్యా మీ బావగారి సొంత తమ్ముడ్ని కాక పోయినా అంతకంటే ఎక్కువైనవాడ్ని. మీ బావెప్పుడూ అంటూంటాడు ఎప్పుడైనా తిరుపతి పోతే ముఖవాటపడకుండా మా బామ్మర్దింటికెళ్లు వాడు నీకూ బామ్మర్దే. అన్నీ వాడే చూసుకుంటాడు. అదీకాక నేనంటే వాడికి ఎంత భయమూ భక్తో కళ్లారా చూస్తావని. అందుకే తిరుపతిలో ఎంతో మంది దగ్గర వాళ్లున్నా నీకే ఫోన్ చేస్తున్నా. పాపం వాళ్లందరూ మేం రాలేదని ఎంతో బాధపడతారనుకో. కాని ఏం చెయ్యను. అన్నయ్య ఆజ్ఞాయె. అసల లక్ష్మణడంవాడ్ని. పాటించక తప్పదు కదా! అవును తిరుమలకు వస్తున్నాం. ఏడూ చిల్లర కల్లా అక్కడుంటాం. ఎస్ ఏడూకోచ్ తయారుగా ఉండాలి సుమా. అసలే మా అన్నయ్యతో మాట ఈ లోగా నేనక్కడికి వస్తున్నన్నమాట బయటపడి మరెవరన్నా ఆపేక్షగా వచ్చారనుకో. మేం కాస్తా వాళ్లతో వెళ్లి పోయాంటే నాదేం ఉందిగాని అక్కకూ నీకూ మాటొచ్చేస్తుంది మరి..."

'ఏం బామ్మర్దీ బాగున్నావా? నేనయ్యా మీ బావగారి సొంత తమ్ముడ్ని కాక పోయినా అంతకంటే ఎక్కువైనవాడ్ని. మీ బావెప్పుడూ అంటూంటాడు ఎప్పుడైనా తిరుపతి పోతే ముఖవాటపడకుండా మా బామ్మర్దింటికెళ్లు వాడు నీకూ బామ్మర్దే. అన్నీ వాడే చూసుకుంటాడు. అదీకాక నేనంటే వాడికి ఎంత భయమూ భక్తో కళ్లారా చూస్తావని. అందుకే తిరుపతిలో ఎంతో మంది దగ్గర వాళ్లున్నా నీకే ఫోన్ చేస్తున్నా. పాపం వాళ్లందరూ మేం రాలేదని ఎంతో బాధపడతారనుకో. కాని ఏం చెయ్యను.

పాపం ఆ బామ్మర్ది ఆఫీసుకు ఓ నాల్రోజులు సెలవు పారేసి వాసాన్ని కుటుంబంతో సహా తిరుమ లకూ, పరిసర ప్రాంతాలకూ తీసుకుపోయి, అయిదు నక్షత్రాల సత్రాలకు మించి నివాస సౌఖ్యం, షడ్రసోపేత విందు భోజనాలూ ఏర్పాటు చేశాడు. చివరిరోజు అందరూ కూర్చుని పిచ్చాపాటి మాట్లాడు కుంటూండగా అన్నాడు వాసం.

ఏవోయ్ మాణిక్య రాకరాక వచ్చాంగదా! మీ అన్నయ్య మనకు బట్టలేం పెట్టడా? అడగవోయ్. నువ్వొకటీ. వాళ్ల స్వంత అక్క నేనూ ఒకటేనా అని.

ఆ బామ్మర్ది గుండెలో రాయిపడ్డా సొంత బావగారితో ఏం తంటా వస్తుందో అని వెంటనే బజారుకు తీసుకుపోయి వస్త్రదానం కూడా చేశాడు. డాలీ చొరవ పుణ్యమా అని పిల్లలిద్దరికీ కొంత జేబు సొమ్ము కూడా దక్కింది.

సాయంత్రం మళ్లీ తిరుపతి స్టేషన్‌లో ట్రైనెక్కేవరకూ అన్ని సపర్యలూ, చివరికి ప్రయాణంలో తినడానికి ఆహారపదార్థాలతో సహా అన్ని సరఫరాలూ ఆ బామ్మర్దే చూసుకున్నాడు.

చెన్నై ఖర్చులు చిన్నాన్న కొడుకు నెత్తినపడ్డాయి. బెంగుళూరు భాగోతం బి.ఎ.లో కలిసి చదువుకున్న కిట్టప్ప భరించాడు. శ్రీశైలం ఖర్చులు శ్రీమతి బంధువులు భుజాన వేసుకున్నాడు. దిగ్విజయంగా జేబులో ఏ మాత్రం 'బరువు' తగ్గకుండా యాత్ర హైదరాబాదులో చేరింది.

వాసం మహా ఉల్లాసంగా ఉన్నాడు. అయినా మనసు పీకుతోంటే అన్నాడు అసలు మనం ఈ యాత్రలో టికెట్లన్నీ ముందే రిజర్వేషను చేయించుకుని తప్పు చేశామేమో అనిపిస్తోంది. మనవాళ్లే అవీ కొనిపెట్టేవాళ్లమేమో...

"నిజమే సుమండీ అంది మాణిక్య తనకూ అలానే అన్పిస్తోంటే.

"కాని నాన్నరూ అలాచేస్తే వచ్చుండే వాళ్లం. మనవాళ్లు టికెట్లు కొని మన ముఖాన పడేద్దామన్నా ఈ వేసవి సెలవుల రద్దీలో అసలు అనుకున్న ప్రకారం మనం అన్ని చోట్లకూ వెళ్లగలిగేవాళ్లమూ కాదు. అయినా ఇప్పుడు మాత్రం నష్టం ఏమొచ్చింది. టికెట్లకైన ఖర్చుకు నాలుగు రెట్లు బహుమతులొస్తున్నాయి కదా! అందిడాలి.

అదీ నిజమే అన్పించింది మిగిలిన ముగ్గురికీ.

సికింద్రాబాదు స్టేషన్లో అనుకున్నట్టే వచ్చేశారు మాణిక్య పిన్నీ బాబాయీ వాళ్లింట్లో రెండు రోజులుండి, ఫిల్మ్‌సిటీ, హైటెక్ సిటీ, టాంకుబండూ, లుంబినీ పార్కు, బిర్లామందిరూ, నక్లెసు రోడ్డూ వగైరా వగైరా చూసేశాక ఆ రోజు రాత్రి నిదానంగా చెప్పింది మాణిక్య "ఇక్కడ వాతావరణం ఇక అనుకూలంగా లేదు. ఏం చేద్దాం?

"ఏం పర్లేదు. మీ చెల్లీ, మా తోడల్లుడూ ఉన్నారుగా .అక్కడకు చేరి పోదాం" అన్నాడు వాసం.

అక్కడా నాల్రోజులున్నాక అంటే వరంగల్, వేములవాడా, యాదగిరి గుట్టా వాళ్ల ఖర్చుతో వెళ్లొచ్చాక మళ్లీ అదే సమస్య...

"ఇప్పుడేం చేద్దాం" ఆలోచనలో పడ్డాడు ఇంకా బాసర ట్రిప్ మిగిలిపోయింది మరి.

కాసేపు ఆలోచించాక డాలీకి "ఫోనెక్కడుందీ?" అని అడిగాడు.

తమ సెల్‌ఫోన్ తెచ్చిచ్చింది బాలి. డాలి వెంటనే అడ్డుకుంది "అదికాదే వెర్రి ముఖమా! మన చిన్నమ్మా వాళ్ల ఫోను లేదూ. దాన్నీ నాన్నారు అడుగుతుంట అంటూ.

డాలీని మెచ్చుకోలుగా చూసి, వాళ్ల ఫోనందుకున ఓ నెంబరు నొక్కాడు. అవతలి వాళ్లు ఫోనెత్తాక హలో నేను వాసాన్ని...అంటూండగానే టక్కున ఫోను పెట్టేసిన శబ్దం వచ్చింది. ఆ తర్వాత అదే నెంబరును ఎన్నిసార్లు నొక్కినా ఫలితం లేకుండా పోయింది. వరసగా మరో నలుగురైదుగురి నెంబర్లు నొక్కినా అదే అనుభవం!

బహుశా మన సంగతి అందరికీ తెల్సి పోయిందేమో నాన్నా అంది బాలి. సాలోచనగా తల పంకించాడు అయినా ఇంకొకడున్నాళ్లే. కాని వాడు మన స్థాయికి సరిపోడు. అందుకే ఇంతవరకూ వాడి జోలికి పోలేదు. ఇప్పుడిక 'తప్పదు కదా!" అన్నాడు.



''వాడెవరో నాకు తెల్సు'' అంది డాలి.

''అదే మమ్మీ నాన్నరి పెద్దమ్మకొడుకు. ఒకసారి ఏదో పని మీద మనూరు వచ్చి చూచి పోదామని మనింటికి వస్తే, మధ్య, నేనూ చెల్లీ ఇంటివెనక నుంచి పక్కింటికి పోయి దాక్కొలే. ఇంట్లో నాన్నారు ఒక్కరే ఉండి ఏదో చెప్పి అయిదు నిమిషాల్లో పంపించేశాడూ...''

''ఓ నాకూ గుర్తొచ్చింది. అప్పుడు నాన్నారికీ, మనింటికీ దిష్టి తగిలేసిందని నాన్నారు అమ్మమ్మతో దిష్టి తీయించు కున్నారు కూడా'' అందుకుంది బాలి. గట్టిగా మాట్లాడొద్దని సైగ చేసి, అతగాడికి ఫోన్ చేసి అందుకున్నాడు వాసం.

ఆ అన్నయ్యా నువ్వేనా మాట్లాడుతోంది! అవును. నేనూ, నీ మరదలూ, పిల్లలూ హైద్రాబాదొన్నాం. అబ్బే ఇక్కడేదో చూడాలని కాదు. అన్నీ ఎప్పుడో చూసేసినవే కదా! కేవలం నిన్ను చూద్దామనే ఇంతదూరం వొచ్చాం. ఆ! మా ఆఫీసరు కూడా ఆశ్చర్యపడ్డాడులే. అన్నంటే ఎంత ప్రొమోయ్ నీకు అందులో సొంత అన్నకూడా కాదంటు న్నావు. ఈ మాంద్యపు రోజుల్లో దూరాభారం కూడా చూడకుండా అంతంత ఖర్చులు పెట్టుకుని వెళ్తున్నా వంటే నీకు బంధుప్రీతి ఎక్కువ సుమా అని. అవును మా ఆఫీసరుతో దెబ్బలాడి మరీ సెలవు మంజూరు చేయించుకుని నిన్ను చూడాలని వచ్చేస్తున్నాం. రేప్రొద్దుట కల్లా వచ్చేస్తాం. స్టేషనుకి రావద్దులే. మేం వచ్చేస్తాంగా. ఏదో ఆ టాక్సీ కిరాయిచ్చెయ్ చాలు. అవునూ రేపు టిఫిన్లూ, భోజనాలూ ఏర్పాటు చేస్తావ్ కదూ. చెప్పాలి కదా! మేమసలు 'శాఖాహారం' ముట్టుకోం. శనివారం కూడా మాంసాహారమే. ఏం చెయ్యమంటావ్. అలా అలవాటై పోయింది. బయటకొచ్చామని ఈ వేళ అలవాట్లు మార్చుకోలేం కదా. అవునూ పిల్లలకు బాసర కూడా చూపించాలి. పెద్దన్నాన్నవి కదూ! ఆ మాత్రం బాధ్యతుండొద్దూ''

టాక్సీలో వెళ్తుండగా అడిగింది డాలి ''అవున్నాన్నారూ మనం ఎవరైనా ఇంటికెళ్లేటప్పుడు మిఠాయీ గట్రా పట్టుకెళ్తాం గదా. ఇప్పుడేం తీసుకోలేదేం?''అని.

మనం ఎవరింటి కెళ్తున్నామో వాళ్ల స్థాయినిబట్టి అలాంటివి తీసుకోవాలి. వీడేలా చూస్తాడో తెలియదు. ముందే ఎందుకు అనవసరపు ఖర్చులు చెప్పాడు వాసం.

మొత్తానికి వాసం పెద్దమ్మకొడుకు అంచాలకు మించి బాగానే జరిపించాడన్నీ, బాసర యాత్రా, అదనంగా చిలుకూరు ముట్టటా ముగిశాక అన్నాడు వాసం.

సాయంత్రం తాజ్ బంజారాకు తీసుకుపొమ్మంటాను. అన్నీ అడిగి అడిగి తెప్పించుకు తినండి. మనం మంచి స్థాయిలో వున్నామని ఎప్పుడన్నా అవసరపడతామని బాగానే పెడుతున్నాడు. మనం మాత్రం ఎందుకు వదలాలి అని.

ఆ సంబరమూ తీరాక, తిరిగి వస్తూండగా మధ్యలో టాక్సీ ఆపించి ఓ పావుకిలో మిఠాయి కొని పెద్దమ్మ కొడుకు చేతిలో ఉంచాడు వాసం తీసుకో అన్నయ్యా ఈ రోజుల్లో తీపి ఎక్కువ తినకూడదు. అన్నీ పాడు రోగా లొస్తున్నాయి. అయినా ప్రేమతో ఇస్తున్నాను. తిని చూడు నా ప్రేమంత తియ్యగా ఉంటుందీ మిఠాయి అంటూ.

సాయంత్రం తాజ్ బంజారాకు తీసుకుపొమ్మంటాను. అన్నీ అడిగి అడిగి తెప్పించుకు తినండి. మనం మంచి స్థాయిలో వున్నామని ఎప్పుడన్నా అవసరపడతామని బాగానే పెడుతున్నాడు. మనం మాత్రం ఎందుకు వదలాలి అని. ఆ సంబరమూ తీరాక, తిరిగి వస్తూండగా మధ్యలో టాక్సీ ఆపించి ఓ పావుకిలో మిఠాయి కొని పెద్దమ్మ కొడుకు చేతిలో ఉంచాడు వాసం తీసుకో అన్నయ్యా ఈ రోజుల్లో తీపి ఎక్కువ తినకూడదు. అన్నీ పాడు రోగా లొస్తున్నాయి. అయినా ప్రేమతో ఇస్తున్నాను. తిని చూడు నా ప్రేమంత తియ్యగా ఉంటుందీ మిఠాయి అంటూ.

విశాఖపట్నం బయల్దేరాక అంది మాణిక్య అదేంటండీ పాపం మరీ ఆ చవకబారు మిఠాయి అదీ పావుకిలో ఇరవై రూపాలది కొనిచ్చారు అని.

చాల్లేవే వాడి అంతస్థుకదే ఎక్కువ అన్నాడు వాసం.

అది సరేగాని ఇప్పుడు అమ్మావాళ్ల బంధువులింటికి పోతున్నాం గదా! ఆయనన్నసలే పెద్దస్థాయి అట గదా. ఆయన మనల్ని ఇంకెత బాగా చూసుకుంటాడో అంది డాలి కలలె కనడానికి సిద్ధమౌతూ.

అవునవును అందుకే గదా ఓ పదివేలు ఖర్చుపెట్టి ఆయనకీ, ఆయన భార్యకీ బట్టలుకొన్నాను. ఇదుగో మాణిక్యా! ఏం చేస్తావో ఏమో మనకైన ఖర్చుకి నాలుగైదు రెట్టయినా రాబట్టాలి సుమా అన్నాడు వాసం.

అందుకేమీ తేడా ఉండదు. అయినా వాళ్లింటి గుమ్మం తొక్కగలగడమే మన లాంటి వాళ్లకు మహాభాగ్యం అంది మాణిక్య.

ట్రైను దిగి దిగగానే స్టేషనంతా ఓ సారి కలయదిరిగేసి, ఎవరూ తమ కోసం వచ్చినట్లు అనిపించకపోవడంతో సెల్లు కొట్టాడు వాసం. ఆయన అందుకున్నాడు. ''అస్టేషను కొచ్చారా? మంచిది! అలాగే ఇంటికొచ్చేయ్యండి. ఇక్కడందరికీ తెలుసు మనిల్లు'' అని టక్కున కట్టేశాడు.

''పెద్దమనిషి కదామరి. ఊపిరి పీల్చుకోడానిక్కూడా వీలు పడనన్ని పనులుంటాయి వాళ్లకు. పోరంబోకుల్లా వచ్చిన వాళ్లందర్నీ స్టేషన్ల వరకూ వచ్చి దండలేసి తీసుకెళ్లేంత తీరిక వాళ్లకెక్కడుంటుందండీ'' అంది మాణిక్య.

నిజమే అన్పించింది వాసానికి కూడా.

ఆటో ఎక్కి గమ్యం చేరుకున్నారు

ముఖం చిట్లించాడాయన, ''ఇదేంటి ఆటో ఎక్కొచ్చారు. ఏవోయ్ అల్లుడూ కనీసం మాలాంటి వాళ్ల ఇళ్ల కొచ్చి నపుడైనా కాస్త దర్జా వెలగబెట్టాలని తెలీదా'' అంటూ

మాణిక్య మొగుడి వంక చిర్రాగ్గా చూసింది. అన్ని సౌకర్యాలూ ఉన్న ఓ గది చూపించి వెళ్లిపోయారు ఆయనా, ఆయనగారీ భార్య. తర్వాత మూడు గంటల వరకూ పట్టించుకున్నవాళ్లులేరు.

→ మిగతాది 38వ పేజీలో

పదిన్నరవుతుండగా పనిపిల్ల తలా రెండిడ్లీ తెచ్చింది. కాఫీ, టీ [illegible]

“పెద్దోళ్లింటే ఉండటం అలా ఏలడదు” చెప్పింది మాణిక్య. కడుపు మాడుతోంటే మాట్లాడే ఓపిక లేక తలాడించాడు వాసం.

మధ్యాహ్నం దసపల్లాకు పోయారు ఓ టాక్సీ చేసుకుని. చుట్టు పక్కలకు సొంతవారు వాడరటట వాళ్లు. భోజనం ముగిశాక అన్నాడాయన “నా దగ్గర చిన్న చిన్న నోట్లుండవోయ్. కార్డేమో వదిలేసిన కోటు జేబులో ఉండి పోయింది. ఏదీ నీకసలు కార్డుందా? అని

ఆ మాత్రం హోప్ తనకూ ఉందన్నట్లు చిరుగర్వంతో క్రెడిట్ కార్డు చూపించాడు వాసం కేష్ పరిమితి ఏభైవేలూ, మొత్తం ఋణ పరిమితి లక్షా ఉందండీ అంటూ

“ఇంకేం అందాకా ఇదివాడదాం” అని చటుక్కున లాక్కుని హోటల్లో దానిపని ముగిశాక దాన్నలాగే కోటు జేబులోకి తోసేశాడు. వాసం అడగబోయాడు కాని మాణిక్య కళ్లతోనే వారించడంతో ఆగిపోయాడు ఛార్జి స్లిప్ మీద మాత్రం నోరు మూసుకుని సంతకం పెట్టేశాడు.

తర్వాత అరకులోయా, బొర్రా గుహలూ, సింహాచలం కొండలూ, రామకృష్ణా బీచ్‌లో సముద్రపుటలల్నీ కిరాయికి కుదుర్చుకున్న టాక్సీలో పోయి చూసేశాక ఇక సొంతూరికి బయల్దేరుతున్నప్పుడు కార్డుని తిరిగిచ్చాడా యన ఏమనుకోకోయ్ అల్లుడూ, డబ్బు ఖర్చయిందని బెంగపడకు, ఈ సారెప్పుడైనా కలిసినప్పుడు చూసు కుందాంలే అంటూ.

ఆ మాటలకు జ్వరమొచ్చేసింది వాసంకి. అసలు తనేం విన్నాడో అర్థంకాని స్థితిలో బయటకొచ్చి టాక్సీ పట్టుకుని స్టేషనుకొచ్చి ఆ తర్వాత సొంతూరికి పోయే ట్రైనెక్కి సీట్లలో కూలబడి కాస్త తేరుకున్నాక అడిగాడు మాణిక్యాన్ని ఏమిటి ఏభై వేలంటున్నాడాయన అని. మాణిక్య తెల్లముఖం వేసింది.

ఎందుకైనా మంచిది ముందా బాంకు సహాయ కేంద్రానికి ఫోనుచేసి కనుక్కో నాన్నారూ చెప్పింది డాలి

వణుకుతున్న వేళ్లతో అదేపని చేశాడు వాసం.

నగదు పరిమితి ఏభైవేల రూపాయలు ఏటీఎం నుంచి తీసినట్టేకాక ఒక వెయ్యా అయిదొందల అరవై ప్రధాన కార్డుమీదా. పద్నాలుగు వేల నాలుగొందలూ ఇరవై నాలుగు అదనపు కార్డుమీదా ఖర్చు చేసినట్టొచ్చింది సమా చారం.

ఒక వెయ్యా అయిదొందల అరవై దసపల్లా ఖర్చు. మరి ఏభైవేల మాటేంటి? అదనపు కార్డు ఖర్చు సంగతేంటి? ఏటిఎం పిన్ సంగతేంటి? తల తిరిగిపోయింది వాసంకి.

అప్పుడు గుర్తొచ్చి చెప్పింది మాణిక్య “అవునండీ పిన్ని మొన్న మాటల్లో అంది. మా కార్డుకి ఏటిఎం పిన్గా మాపెళ్లి సంవత్సరాన్ని పెట్టుకున్నాం. మీరేం పెట్టుకున్నారో అమ్మాయ్ అని. నేను ఆస్థాయి వాళ్లతో పోలిక భలే ననిపించింది అని మేమూ అంతే పిన్నీ అన్నా. మీ పెళ్లయింది 1991 లోనే కదూ అంటూన్న కనిపెట్టలేక పోయా సుమా!

“మరి ఏడాన్ కార్డు సంగతేంటి?” “ఏడుపుగొంతుతో అడిగాడు వాసం. అదీ అమ్మా చిన్నమ్మతో కలిసి అదేదో షాపింగ్‌మాల్‌కి వెళ్లిందిగా అక్కడ ఖర్చు చేసుకుంది ఊహించి చెప్పేసింది డాలి

తలూపింది మాణిక్య అవునండీ. పిన్ని అక్కడో పట్టుచీర చూసి ముచ్చటపడి నా కార్డు తేలేదే అమ్మాయ్ అంటేనూ...నసిగింది.

“అయ్ బాబోయ్. మునిగిపోయాంకదే అన్నాడు” వాసం సీట్లోంచి కిందకు జారిపోతూ

ఇంటికెళ్లాక అర్థమైంది నష్టం ఇంకా ఉందని. ఇల్లు నెలకే అద్దెకు తీసుకున్న తనకు ఇంకా సరైన ఇల్లు దొరకక పోవడం వల్ల ఇప్పట్లో ఇల్లు ఖాళీచేసేది లేదనేశాడు సుందరం. పైగా ఆర్నెల్ల ముందు నోటీసిచ్చావా? అసలు మన మధ్య రాతపూర్వక ఒప్పందం ఏదన్నా ఉందా? రెంటు కంట్రోలు చట్టముందని అసలు నీకు తెలుసా? అంటూ రెచ్చి పోయాడు. అన్నీ గమనిస్తున్న రావుగారు చిద్విలాసంగా నవ్వుతూ “అందుకేనోయ్ వాసం వాడ్ని నే ఇల్లు ఖాళీచేయింది జాగ్రత్త సుమీ. బహు ఇబ్బంది కరమైన మనిషి వాడు అన్నారు.

“ముందు చెప్పలేదేమండీ” ఆక్రోశించింది మాణిక్య.

“ముందు చెప్తే మీరు ఇల్లివ్వరు గదమ్మా. మేమూ తనకు మించి త్యాగం చేయకూడదు మరి!” అన్నాడాయన.

నెత్తీ నోరూ బాదుకుంటూ ఉన్న ఫళాన అద్దింటి కోసం పరుగెత్తబోయాడు వాసం తలదాచుకోడానికో నీడ కావాలి కదా మరి!

ఇంతలో అందిబాలి “కాలుక్యులేటర్ తెచ్చివ్వానా నాన్నారూ. ఎంత నష్టం వచ్చిందో లెక్కేద్దూగాని”

కోపం నసాళానికి అంటుతూంటే బాలివైపు కోపంగా చూడబోతూండగానే పాపం వాసం శరీరం స్పర్శ జ్ఞానం కోల్పోతున్నట్లు మెదడు ఏదో జ్ఞానం కోల్పోతున్నట్లు అవుతూండగా అలాగే నేల మీదకు జారిపోయాడు. ●

## యువకుల్లో పెరుగుతున్న స్లిమ్ బాడీక్రేజ్!



యువతుల్లో జీరో ఫిగర్ కావాలనే ఆశ ఆకాంక్ష ఎప్పట్నించో ఉంది. అది అంత అసహజంగా అనిపించదు. కానీ నేడు కుర్రాళ్లు కూడా తమ బరువు తగ్గించుకుని స్లిమ్ ట్రిమ్‌గా ఉండాలనే తాపత్రయ పడుతున్నారు. స్లిమ్మింగ్ సెంటర్స్‌కి పరుగులు దీస్తున్నారు. మెట్రోసిటీస్‌లో కండలను కరిగించాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఒకప్పుడు స్టెరాయిడ్స్‌కై తపించేవారు, నేడు ఆకలి చంపే మందుకై అర్రులు చాస్తున్నారు. 30 శాతం యువకులు బాడీని లీన్ అండ్ స్లిమ్‌గా ఉంచాలనే తహతహలాడుతున్నారు. డైటింగ్ చేస్తూ జిమ్‌కు వెళుతున్నారు. ఆకలి చంపుకోటానికై సిగరెట్స్‌ని ఊదేస్తున్నారు. వీరి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోందని పెద్దలు గగ్గోలు పెడుతున్నారు. పైగా కాస్మటిక్ సర్జరీపై ఎగబడుతున్నారు. పొట్ట, శరీరంలోని ఫాట్స్‌ని తొలగించుకోటానికై లైపోసెక్షన్ వైపు సాగుతున్నారు. నేటి అమ్మాయిలు కూడా స్లిమ్, ఫెమినైన్, సాఫ్ట్ లీన్‌గా ఉన్న కుర్రాళ్లనే అభిమానిస్తున్నారు. బెస్ట్ ఫిజిక్, గర్ల్ ఫ్రెండ్ కోసం సాఫ్ట్ లీన్ బాడీకై తాపత్రయ పడుతున్నారుట. ఒకప్పుడు మజిల్ మాన్‌గా పేరుపడ్డ 60 నించి 88 కె.జిలున్న కుర్రాళ్లు వెయిట్ తగ్గటానికే కృషి చేస్తున్నారు. ఎక్సర్ సైజు కన్నా కూడా డైట్, మెడిసిన్ గూర్చే అడుగు తున్నారు. అతి సర్వత్రా వర్జయేత్. కొంతమంది కుర్రాళ్లు తెగ ఉపోషాలుండి, శక్తికి మించి వ్యాయా మం చేసి కళ్లు తిరిగి పడిపోతున్నారుట. ప్రతి యువకుడు మూడువేల కాలరీల ఆహారం తీసుకోవాలి. లేకుంటే రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. శరీరం బరువు 50 కె.జి మించరాదు అనుకోటం అపోహ మాత్రమే. జీరో ఫిజిక్ కోసం అగచాట్లు పడకుండా కమ్మగా తిని హాయిగా నవ్వుతూ త్రుళ్లుతూ ఉంటే చాలు సుమా!

\- కరుణ